విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 31, జనవరి 2025

ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - డోన్ : ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పి.సుంకయ్య, డోన్ మండల కార్యదర్శి బి.నారాయణ, పట్టణ కార్యదర్శి మోట రాముడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం డోన్ పట్టణంలో సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈనెల 29 నుంచి 5వ తేదీ వరకు ఇల్లు లేని పేద ప్రజల నుండి దరఖాస్తులు తీసుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లులేని నిరుపేద ప్రజలకు పట్టణాలల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చి కేబినెట్‌లో తీర్మానం చేశారని, ఆ ప్రకారం కేటాయింపులు చేయాలని వారు కోరారు. ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇచ్చి నిర్మాణ సామాగ్రిని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ప్యాపిలి మండల కార్యదర్శి పి.వెంకటేష్, డోన్ పట్టణ సహాయ కార్యదర్శి ఎన్‌కె రామ మోహన్, ఏఐటీయూసీ కార్యదర్శి జి.అబ్బాస్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పృధ్వీకుమార్, అధ్యక్షుడు హరికృష్ణ, ఏపీ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి ఎస్.షిరిన్, నాయకులు బాల మద్దయ్య, ఖాదర్ బాష, శ్రీనివాసులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

వికసిత్ లీడర్‌ను సన్మానించిన ఇందిరా రెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె: స్థానిక టిడిపి కార్యాలయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్వహించిన వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ కార్యక్రమంలో విజేతగా నిలువడమే కాకుండా, ఢిల్లీ లోని భారత్ మండపంలో జరిగిన నేషనల్ యూత్ ఫెస్టివల్ 2025కి ఆంధ్ర ప్రదేశ్ తరపున హాజరై,ఉమెన్ ఇన్ పాలిటిక్స్ అనే అంశంపై తన ఆలోచనలను ప్రధానమంత్రి మోదీకి వ్యక్తపర్చిన బనగానపల్లె వాసి ముల్లా జాస్మిన్ జహాన్ బిసి ఇందిర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలువడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ ఇందిరా రెడ్డి ముల్లా జాస్మిన్ జహాన్ ప్రతిభాపాటవాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు శాలువా కప్పి, పూలకుండీ ఇచ్చి సత్కరించారు. భవిష్యత్తులో ముల్లా జాస్మిన్ జహాన్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన ఫిరోజ్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల స్థానిక అయ్యలూరు మెట్ట దగ్గర జి.హుస్సేన్ వలి, జి.మగ్బుల్ హుస్సేన్‌లు నూతనంగా ఏర్పాటు చేసిన హుస్సేన్ సావలి ఫిల్లింగ్ స్టేషన్‌ను నంద్యాల టీడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆత్మీయ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ వ్యాపారం బాగా జరిగి దిన దినాభివృద్ధి చెందాలని 10 మందికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఆ దేవుడు వీళ్ళని ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో త్రిలింగేశ్వర్ రెడ్డి, అయూబ్, మునియార్ ఖలీల్, జనసేన సుధాకర్, రవి, టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

గోకులం షెడ్డును ప్రారంభించిన ఏపీఓ

విశాలాంధ్ర-బండి ఆత్మకూరు: మండల కేంద్రంలోని బండి ఆత్మకూరు గ్రామంలో గురువారము గోకుల షెడ్డును ఏపీవో వసుధ, సర్పంచ్ సంధ, మండల అధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి ప్రారంభించారు. ఏపీవో మాట్లాడుతూ రైతు జయ కృష్ణ ఆరు గేదెల గోకుల షెడ్డును నిర్మించారు. ప్రభుత్వ సహాయం రూ.2.30 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. గ్రామంలో గోకుల షెడ్లను నిర్మించాలనుకుంటే పశువైద్యుని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ వరద రాజులు. టెక్నికల్ అసిస్టెంట్లు ప్రియ స్వప్న, మనోహర్, స్వాములు, టీడిపి నాయకులు బైరెడ్డి లక్ష్మిరెడ్డి, అంజద్ పాల్గొన్నారు.

రజకుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర - రుద్రవరం: రాష్ట్రంలోని రజకుల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి ఉంచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర రజక సంఘం నాయకులు మద్దిలేటి అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై వరప్రసాద్ రజక విద్య సేవ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రజకులు దశాబ్దాలుగా కులవృత్తి మీద ఆధారపడి జీవనం సాగించుకుంటూ ఆర్థికంగా వెనుకబడి జీవితాలను గడుపుతున్నారన్నారు. రజకులను అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఇప్పటికీ గ్రామాలలో రజకులకు దోబీగాట్లు, ఉతికిన గుడ్డలు ఆరబెట్టడానికి స్థలాలు లేక ఎన్నో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్వ నగర్ రాము, మండలనాయకులు ముసలయ్య, గాలయ్య, వెంకటేశ్వర్లు, మౌలాలి, మండల యువజన నాయకులు మౌలాలి, గోపి, పకీరయ్య, నరసింహులు, బాలు, రమణ తదితరులు పాల్గొన్నారు.

గుడిసె దగ్ధం.. తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని జీనపల్లి గ్రామంలో అన్నెం నాగమ్మకు చెందిన గుడిసె గురువారం దగ్ధం కాగా, పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు వ్యాపించాయి. సకాలంలో స్థానికులు స్పందించి ఇంట్లో ఉన్న వృద్ధురాలిని కాపాడి, ఆహార వస్తువులను, దుస్తులను కొన్నిటిని కాపాడగలిగారు. మంటలు ఇతర చోటికి వ్యాపించకుండా స్థానికులే అదుపులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదానికి గురై నిలువనీడ లేకుండా పోయిందని బాధితురాలికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు.

పందుల మధ్యనే విద్యార్థుల భోజనం

చెట్లు, రాళ్లు, ఎండనే వారికి డైనింగ్ హాలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు అపరిశుభ్రతతో నెలకొన్న ఆరుబయటనే భోజనం చేస్తున్నారు. చెట్లు, రాళ్లే వారికి డైనింగ్ హాలుగా ఉండడంతో ఎండ వేడికి అల్లాడుతున్నారు. మరోవైపు పందుల ఉధృతి పాఠశాలలో ఎక్కువగా ఉండటంతో తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఉన్నత పాఠశాలలో 230 మంది విద్యార్థిని విద్యార్థులు ప్రస్తుత విద్యా సంవత్సరంలో చదువుతున్నారు. పాఠశాలలో సమస్యలు తిష్ట వేయడంతో విద్యార్థులకు ఇక్కట్లు తప్పడం లేదు. పాఠశాలలో వంటశాల గది ఉన్న మిడ్ డే మీల్స్ నిర్వాహకులు ఆరు బయటనే కట్టెల పొయ్యి పైన ఆహారాన్ని తయారు చేస్తున్నారు. ఆరుబయటే విద్యార్థులకు ఆహారాన్ని వడ్డిస్తుండడంతో వారు అక్కడే చెట్లు లేదా రాళ్ల మధ్య భోం చేస్తున్నారు. భోజనం సమయానికి పందులు కూడా గుంపులు గుంపులుగా వస్తుండడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఆరుబయట భోంచేస్తున్నప్పుడు రాళ్లలో ఉన్న పురుగు పుట్ట ఏదైనా వచ్చి కాటు వేస్తే ఎవరు బాధ్యత వహిస్తారు అంటూ గ్రామ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మిడ్ డే మీల్స్ నిర్వాహకులు, పాఠశాల ఉపాధ్యాయులపై సరైన పర్యవేక్షణ ఉన్నతాధికారులు చేయకపోవడంతోనే ఈ దుస్థితి నెలకొందని గ్రామ నాయకులు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

మాస్టర్ ప్లాన్‌తో క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే బుడ్డా

విశాలాంధ్ర - మహానంది : మహానంది క్షేత్రాన్ని మూడు వందల కోట్ల రూపాయలతో మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేయాలసి ఉందని శ్రీశైల నియోజక వర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. గురువారం మహానంది పుణ్యక్షేత్రం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉపాధి హామీ పథకం ద్వారా రూ.7లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు. గాజులపల్లి టోల్గేట్ నుండి ఫారం వ్యవసాయ కళాశాల వరకు అధ్వాన్నంగా ఉన్న రోడ్డుతో పాటు పాలేటి వాగుపై 7 కోట్ల 80 లక్షల రూపాయలతో బ్రిడ్జిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. గత వైసిపి హయాంలో శిల్పా చక్రపాణి రెడ్డి సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పుకుంటూ వచ్చారని ఎక్కడా ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదన్నారు. దాతలు అభివృద్ధికి సహకరిస్తే సొంత నిధులని చెప్పుకోవడం సిగ్గు చేటు అన్నారు. కేసికెనాల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బన్నూరు రామలింగారెడ్డి,ఎంపిపి బుడ్డారెడ్డి యశశ్విని,జడ్ పి టి సి.మహేశ్వర రెడ్డి, మహానంది దేవస్థానం మాజీ చైర్మన్ నాగభూపాల్ రెడ్డి, తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఓ మహమ్మద్ దౌల, ఏపిఎం మనోహర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తోంది : మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని మానవ దైనందిన జీవితంలో క్రీడలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. రామకృష్ణ డిగ్రీ కాలేజ్ మైదానంలో 28వ జూనియర్ నేషనల్ సెపక్ తక్రా ఛాంపియన్ షిప్ వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా,యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని, రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ తదితర ఒలంపిక్ క్రీడలకు ప్రభుత్వంతో పాటు అనేక క్రీడా సంఘాలు కూడా ప్రోత్సాహం ఇస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల పట్ల చిత్తశుద్ధితో ఉందని, వచ్చే నాలుగు సంవత్సరాల్లో ఆంధ్ర రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ గా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించి తోడ్పాటును అందించాలన్నారు. నంద్యాలలో జాతీయస్థాయిలో ఏర్పాటు చేసిన సెపక్ తక్రా ఛాంపియన్ షిప్ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు జిల్లెల్ల శ్రీరాములు, మార్క్ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి, జిల్లా రవాణా అధికారి ఐశ్వర్యారెడ్డి, రామకృష్ణ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు రామకృష్ణారెడ్డి, సెపక్ తక్రా అసోసియేషన్ సభ్యులు, శాంతినికేతన్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో విఫలమైన చంద్రబాబు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి విమర్శించారు. స్థానిక కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు ఏమి మాట్లాడారో ప్రజలందరికీ తెలుసన్నారు. అప్పుల్లో ఉన్నామని సంక్షేమ పథకాలు అమలు చేయలేమని చెప్పడం జరిగిందన్నారు. సంపద సృష్టిస్తామని, సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఎన్నికల సభల్లో ఆయన చెప్పారని ప్రతిదానికి ఒక ప్రణాళిక ఉందని, ఆయన తనయుడు లోకేష్ చెప్పారన్నారు. అధికారంలోకి వచ్చాక పెన్షన్ తప్ప ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం మరో శ్రీలంకగా మారుతుందని చంద్రబాబు చెప్పారని ఆయన ఎద్దేవా చేశారు. కరోనా సమయంలో ప్రజలకు సంక్షేమం అందించిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు. రాష్ట్రానికి మంజూరైన మెడికల్ కళాశాలను చంద్రబాబు వెనక్కి పంపించి విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేశారన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం చేసిన అప్పులు ఎంతో చెప్పలేకపోతున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తారా, లేదా అనేది స్పష్టత ఇవ్వాలన్నారు. ప్రజలు చంద్రబాబు మొఖం చూసి ఓట్లు వేయలేదని ఆయన ఇచ్చిన హామీలను చూసి ఓట్లు వేశారన్నారు. సంపద సృష్టిస్తానని చెప్పిన చంద్రబాబు సంపద సృష్టించలేకపోయారని ఆయన ఎమ్మెల్యేలు మాత్రం అక్రమార్గాన సంపద సృష్టించుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా వైసీపీపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని హామీలు అమలు చేసి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ప్రజలకు చేసిన మోసాలను ప్రతి గడపకు వెళ్లి చెప్పడం జరుగుతుందన్నారు. ప్రజలతో కలిసి తాము ఉద్యమిస్తామన్నారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, గంగుల రామిరెడ్డిలు పాల్గొన్నారు.

పద్మశ్రీ అవార్డు రావడం గర్వించ దగ్గ విషయం

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: మండలంలోని స్థానిక పట్టణంలో గురువారం నాడు మాదిగ జాతి ముద్దు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు పొందినందుకు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడెమ్మనూరు రాజు ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీలతో ర్యాలీ నిర్వహించి, స్వీట్లు పంచుకొని హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడెమ్మనూరు రాజు మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ అన్నకు పద్మశ్రీ అవార్డు రావడం మాదిగ జాతి గర్వించదగ్గ విషయం అని, ఈయనను భావి తరాల యువకులు సేవాగుణము అలవర్చుకోవాలని చెప్పారు. మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు వెనక చాల కృషి పట్టుదల ఉంది ఆ కృషి పట్టుదల ఫలితంగా ఈ అవార్డు రావడం జరిగిందని అన్నారు. కోవెలకుంట్ల మండల ఇంచార్జి నాగేశ్వర రావు మాదిగ, లింగన్న మాదిగ, ఓబులేసు మాదిగ, పెద్దమునయ్య మాదిగ, నాగన్న మాదిగ మాదిగ, నాగరాజు మాదిగ, వెంకటరాముడు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఎన్నిక పట్ల హర్షం

విశాలాంధ్ర-డోన్ : ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిగా ఈ నెల 24 వ తేదీన నంద్యాలలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు, వల్లరాజు, నాసర్ జీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్న సూర్య ప్రతాప్‌ను జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర నాయకత్వం ఎన్నిక చేయడం పట్ల డోన్ మండల కార్యదర్శి మనోజ్, మండల అధ్యక్షులు శశిధర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ప్రవీణ్ లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్యాపిలి మండలం ఎస్.రంగాపురం గ్రామానికి చెందిన సూర్య ప్రతాప్ చిన్నతనం నుండి ప్రభుత్వ హాస్టళ్లలో విద్యను అభ్యసించి, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం చేసే ఉద్యమాలకు ఆకర్షితుడై, కర్నూలు నగరంలో ఇంటర్, డిగ్రీ చదువుకుంటూ అనేక ఉద్యమాలకు న్యాయకత్వం వహించి విజయాలు సాధించిన విద్యార్థి నాయకుడు సూర్య ప్రతాప్ అని వారన్నారు. జిల్లా విభజన అనంతరం డోన్ కేంద్రంగా ఒకవైపు న్యాయవాద విద్యను అభ్యసిస్తూ, మరోవైపు జిల్లా అధ్యక్షులుగా నంద్యాల జిల్లాలో అనేక విద్యార్థి ఉద్యమాలకు న్యాయకత్వం వహించారన్నారు.

విజన్ 2047 పేరుతో కలల రాజ్యంలో చంద్రబాబు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆదానితో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం తక్షణమే రద్దు చేసుకోవాలని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో నెల్లూరులో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా విద్యుత్ చార్జీలు తగ్గించాలని, ట్రూఅప్ చార్జీలు ఉపసంహరించు కోవాలని కోరుతూ నెల్లూరు జిల్లాకు బయలుదేరిన సిపిఎం జీపు జాతను నంద్యాల గాంధీచౌక్ వద్ద ఎంఏ గఫూర్, జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, కార్యదర్శి వర్గ సభ్యులు నాగరాజు, ఏసురత్నం, పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ లతో కలిసి ప్రారంభించారు. అంతకు ముందు జరిగిన ప్రారంభ సభకు పట్టణ కార్యదర్శి అధ్యక్షత వహించగా ఎంఏ గఫూర్ మాట్లాడుతూ నెల్లూరులో జరుగుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జీపు జాతాలు నెల్లూరుకు బయలుదేరుతున్నాయని, వైజాగ్ నుండి విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడాలని ఒక జీపు జాత, కడపలో స్టీల్ పరిశ్రమను ఏర్పాటు చేయాలని ఒక జీపు జాత, నంద్యాల నుండి విద్యుత్ చార్జీలు తగ్గించాలని, సెకి ఒప్పందాలను రద్దు చేయాలని కోరుతూ జీపు జాతాలు బయలుదేరుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ 2047 పేరుతో కలల రాజ్యాన్ని తెస్తున్నాడన్నారు. మరోసారి రాష్ట్ర ప్రజలను మాయాజాలంలోకి తీసుకుపోతున్నాడని ఎద్దేవా చేశారు. గతంలో కూడా విజన్ 2020 అంటూ ప్రజలను మోసం చేశారని వ్యాఖ్యనించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం ఇప్పట్లో సాధ్యం కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులెత్తేశాడని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేమని సీఎం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ ప్రభుత్వంలో అమలు చేస్తున్న స్మార్ట్ మీటర్లు బోగసని, ప్రజలపైన భారాలు పడుతాయని చెప్పిన చంద్రబాబు, నారా లోకేష్ లు అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేస్తున్నారని ప్రతి ఇంటికి, రైతుల మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో సోలార్ కార్పొరేషన్ ప్రజల కోసం కాదని ఆదాని కోసమని అర్థమౌతుందన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పుల్లా నరసింహ, ఎంఆర్ నాయక్, సీనియర్ నాయకులు తోట మద్దులు,శ్రీనివాసమూర్తి, రామ రాజు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కెఎండి గౌస్, వెంక లింగం, జైలన్, శివ పాల్గొన్నారు.

వైభవంగా పల్లకి ఉత్సవం

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని మూడురాళ్ళపల్లె గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పల్లకి ఉత్సవం గురువారం అత్యంత వైభవంగా చేసారు.శ్రావణ నక్షత్రం సందర్భంగా ఆలయంలో గ్రామస్థులు, వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున చేరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకి ఉత్సవం నిర్వహించారు.వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో పులి వందనారెడ్డి, పులి ఓబులరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, రామ నరసింహారెడ్డి, చంద్ర ఓబులరెడ్డి, నరసింహారెడ్డి, బొడ్డు వేణుగోపాల్ రెడ్డి, పుల్లారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

క్రీడాశాఖ మంత్రిని కలిసిన పీఈటీ

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: ఆత్మకూరు పట్టణం ప్రవేట్ పీఈటీ పుల్లయ్య మాట్లాడుతూ ఈనెల జనవరి 29న క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డిని మర్యాదపూర్వకంగా పీఈటి పుల్లయ్య కలిశారు. జనవరి 28 నుంచి ఫిబ్రవరి రెండో తేదీ వరకు జరిగే జాతీయస్థాయి సభతక్రా క్రీడలు ప్రారంభించడానికి వచ్చారని పిఈటీ పుల్లయ్యతో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ప్రైవేట్ పీఈటీలు పాల్గొన్నారు.

మంత్రి బీసీ ఆదేశాలతో ముళ్ళ పొదలు తొలగింపు

విశాలాంధ్ర - బనగానపల్లె: ముళ్లపదులు తొలగించే కార్యక్రమం చేపట్టినందుకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహ వార్డెన్ నాగేంద్ర రవ్వలకొండ సమీపంలో గల ప్రభుత్వ బీసీ బాలుర హాస్టల్ పరిసరాల్లో ముళ్లపదులు తొలగించాలన్నారు. ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహ హాస్టల్ వార్డెన్ నాగేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, గురువారం నాడు మంత్రి ఆదేశాల మేరకు జేసీబీ చేరుకొని ముళ్లపదులు తొలగించే కార్యక్రమం చేపట్టడం జరిగింది.

సీనియర్ వైసీపీ నాయకులు మృతి

విశాలాంధ్ర - చాగలమర్రి: మండలంలోని బ్రాహ్మణపల్లె గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బాలబుజ్జి తండ్రి ముర్రబోయిన నాగన్న (73) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసు కున్న వైసీపీ నాయకులు మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డిలు గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, వైసీపీ నాయకులు వెంకట్రామిరెడ్డి, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

పీడీఎస్‌యూ నుండి పి.మర్రిస్వామి తొలగింపు

విశాలాంధ్ర - నందికొట్కూరు: పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్య క్షులుగా కొనసాగుతున్న పి.మర్రిస్వామిని తమ సంఘం నుండి తొలగించడం జరిగిందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు గురువారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పి.మర్రిస్వామి పీడీఎస్‌యూ సంఘ నియమ నిబంధనలను ఉల్లంఘించి, సంఘం నిర్మాణానికి వ్యతిరేకంగా వ్యవహరించినందున, పీడీఎస్‌యూ పిలుపులను పాటించనందున క్రమశిక్షణ చర్యలో భాగంగా ఆయనను తమ సంఘం నుండి తొలగిస్తున్నామని అతని సభ్యత్వం రద్దు చేస్తున్నామని తెలిపారు. ఇకమీదట అతను నిర్వహించే సంఘ కార్యకలాపాలకు, ఆర్థికపరమైన విధానాలకు మాకు ఎటువంటి సంబంధంలేదని పత్రికా ముఖంగా తెలుపుతున్నామని, రాబోయే రోజుల్లో పీడీఎస్‌యూ నందికొట్కూరు డివిజన్ నూతన కమిటీని ప్రకటిస్తామని తెలిపారు.

వక్తృత్వ పోటీలందు గురురాజా విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : జిల్లాస్థాయిలో నంద్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారు నిర్వహించిన వక్తృత్వ పోటీల నందు శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లుగా పాఠశాల డైరెక్టర్ పి షేక్షావలి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ ఆర్గనైజేషన్ వారు జిల్లా స్థాయిలో 8,9,10 తరగతి బాలికలకు ప్రత్యేకంగా డిగ్నిటీ ఆఫ్ గర్ల్స్ అంశంపైన వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల నందు ఇంగ్లీష్ విభాగంలో ఎన్.కాత్యాయని ప్రథమ స్థానం, హన్సిక రెడ్డి ద్వితీయస్థానం, తెలుగు విభాగంలో విహారికా ద్వితీయ స్థానం సాధించారు. వీరికి డాక్టర్ రామకృష్ణారెడ్డి, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు, స్టేట్ ఐఎంఏ ఫాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ జి.రవికృష్ణ, ప్రముఖ గైనకాలజిస్ట్ లక్ష్మీ సౌజన్య, అరుణ కుమారి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల విజయాలకు చక్కని శిక్షణ అందించిన ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మోమిన్ ముస్తఫా

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: వైసీపీ శ్రీశైలం నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా మాజీ రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ మోమిన్ అహ్మదుషన్ తనయుడు వైసిపి యువ నాయకుడు మోమిన్ ముస్తఫాను వైసిపి శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియమించడం వట్ల హర్షం వ్యక్తం చేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

పాఠశాల అభివృద్ధికి చేయూతనిస్తాం : ఎస్సై తిరుపాలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : పాఠశాలకు మౌలిక సదుపాయాలతో పాటు, పాఠశాల అభివృద్ధికి చేయూతనిస్తామని బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై తిరుపాలు అన్నారు. గురువారం మండల పరిధిలోని వడ్డెమాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందంతో సమావేశమై పాఠశాలకు కావలసిన మౌలిక సదుపాయాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపాలు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు, క్రీడలలో రాణించాలని క్రీడాకారులకు కావలసిన సహాయ సహకారాలను తనవంతుగా అందజేస్తానని, చదువుతోపాటు ఉత్తమ క్రీడాకారులుగా ఎదిగిన విద్యార్థులకు భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయన్నారు. అనంతరం పాఠశాల గణిత ఉపాధ్యాయుడు డి.ఈశ్వరయ్య మాట్లాడుతూ తమ పాఠశాలపై ప్రత్యేక శ్రద్ధను వహించి పాఠశాలను దత్తత తీసుకొని పాఠశాల అభివృద్ధికై కృషి చేస్తున్నందుకు ఆయనకు అభినం దనలు తెలిపారు. పాఠశాల లోని పూర్వపు విద్యార్థులను సమీకృతం చేసి పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతున్న నందికొట్కూరు మండల విద్యా శాఖ అధికారి సుభానుకి ప్రత్యేక అభినం దనలు తెలియ జేశారు. అనంతరము ఉపాధ్యాయ బృందము ఎస్సై తిరుపాలు ను దృశ్యాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అల్లి హుస్సేన్, ఫిజికల్ డైరెక్టర్ రాజేశ్వరి దేవి, ఎస్.నొమన్ హుస్సేన్, ల్యాబ్ అసిస్టెంట్ రమేష్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్ : బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ పూనె-అహ్మద్‌నగర్ రోడ్, విమన్ నగర్, పూనె-411014.
బ్రాంచ్ ఆఫీస్ : బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఆఫీస్ నం.204, పీవి కాంప్లెక్స్, గాయత్రీ ఎస్టేట్స్, 518001
BAJAJ FINANCE

స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు, 2002 యొక్క 8(1) నిబంధనతో చదివే అనుబంధం-4 ప్రకారం)

[illegible]

లోన్ ఎకౌంట్ నం./రుణగ్రహీత (లు)/ సహ-రుణగ్రహీత(లు), హామీదారు(లు)పేరు& చిరునామాలు	హామీగా పెట్టిన స్థిర ఆస్తి వివరాలు	సెక్షన్ 13(2) కింద నోటీసు తేదీ & నోటీసులో పేర్కొన్న బకాయి / స్వాధీనత తేదీ
రుణఖాతా సంఖ్య- P6G9PMB8623145 బ్రాంచ్: నంద్యాల 1. ఎం/ఎస్. హాజీ అబ్దుల్ అజీజ్ కూల్ డ్రింక్ షాప్, దీనికి యజమానిగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఎస్ ఫరావుల్లాఅర్/ఓ. డోర్ నెం. షాప్ నెం. 1 గాంధీ చౌక్, నంద్యాల గ్రామం నంద్యాల మండలం, కర్నూలు జిల్లా. కర్నూలు-518501 ఆంధ్రప్రదేశ్. ఇమెయిల్ ఐడి: saleem@gmail.com సంప్రదించు నంబర్: 8143323385. మరియు ఆర్/ఓ. నెం. 7/89 డి-7, సర్వేనం.883, నడిగడ్డ ,నంద్యాల మున్సిపాలిటీ మరియు జిల్లా , ఏపి-518501 వద్ద కూడా. 2. ఎస్ ఫరావుల్లాం అర్/ఓ. హెచ్.నం. 7 354 నడిగడ్డ, నంద్యాల, నంద్యాల, కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518501. ఇమెయిల్ ఐడి: saleem@gmail.com సంప్రదించు నంబర్: 8143323385 3. షేక్ షహనాజ్ అర్/ఓ. హెచ్.నం. 7 354 నడిగడ్డ, నంద్యాల, నంద్యాల, కర్నూలు, ఆంధ్రప్రదేశ్-518501. ఇమెయిల్ ఐడి: ఇమెయిల్ ఐడి: saleem@gmail.com సంప్రదించు నంబర్:8143323385	ఏపి 518501, నంద్యాల జిల్లా మరియు మున్సిపాలిటీ, నడిగడ్డ సర్వే నం.883లో ఉమ్మడి ప్రదేశాల(ఏరియా కొలత 871 చ.అ.)లో తగిగిన వాటాతో పాటు హెచ్.నం.7/89 డి-7 యొక్క ఆస్తి మొత్తంగా. సరిహద్దులు: తూర్పు: రోడ్డు; పడమర: అజాద్ భూమి; ఉత్తరం: సంజమాల చిన్న హుస్సేన్ సాహెబ్ భూమి; దక్షిణం: జావీద్ భూమి	07/11/2024 & రూ.22,65,298/- లాంఛన ప్రాయ స్వాధీనత తేదీ: 27-01-2025

తేదీ : 31/01/2025, ప్రదేశం : నంద్యాల
సం/-అధీకృత అధికారి, ఎం/ఎస్. బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

ప్రగతి పద్దులకు పచ్చజెండా

విశాలాంధ్ర - కర్నూలు సీటీ: కర్నూలు నగరపాలక సంస్థ 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను పాలకవర్గం ఆమోదించింది. రూ.291.67 కోట్లతో అధికారులు ప్రతిపాదిత బడ్జెట్ ప్రవేశపెట్టగా, కార్పొరేటర్లు పలు సందేహాలకు వ్యక్తం చేశారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక కౌన్సిల్ హాలులో మేయర్ బీవై రామయ్య అధ్యక్షతన బడ్జెట్, సాధారణ సమావేశం నిర్వహించారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం బడ్జెట్‌లోని అంశాలను అధికారులు చదివి వినిపించారు. మొత్తం ఆదాయం రూ.363.99 కోట్లు, ఖర్చు రూ.162.77 కోట్లు, రెవెన్యూ ఆదాయం రూ.201.22 కోట్లు, ప్రభుత్వ గ్రాంట్లు రూ.162.77 కోట్లు, మూలధన రాబడి రూ.138.69 కోట్లు, నికర మిగులు రూ.72.31 కోట్లుగా అంచన వ్యయం చూపించారు. అనంతరం సాధారణ సమావేశం నిర్వహించి, 17 అంశాలపై చర్చించి, ఆమోదం తెలిపారు. రూ.6.79 కోట్లతో వివిధ అభివృద్ధి పనుల కేటాయింపునకు పచ్చ జెండా ఊపారు. ఇక కార్పొరేటర్లు లేవనెత్తిన సమస్యలకు కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు సమాధానం ఇచ్చారు. కూడళ్ళలో బ్యానర్లు నిషేధిస్తామని కమిషనర్ తెలిపారు. మహనీయులను అందరూ గౌరవించాలని, వారి విగ్రహాలు కనబడకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం సరికాదని అన్నారు. పైగా దానివల్ల ప్రమాదం జరిగే అవకాశం సైతం ఉందన్నారు. పార్కు స్థలాల ఆక్రమణలను కట్టడి చేస్తామని, పార్కుల వద్ద ఎంట్రీ రుసుమును ప్రైవేటు వ్యక్తులు వసూలు చేయకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వారంలోపు భారత జంతు సంక్షేమ మండలి నుండి ప్రాజెక్ట్ రికగ్నేషన్ సర్టిఫికెట్ వస్తుందని, వచ్చిన వెంటనే కుక్కలకు కుటుంబ సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలను ప్రారంభిస్తామన్నారు. చెత్త వాహనాలు మరమ్మతులు వేగవంతం చేస్తామన్నారు. 15వ ఆర్థిక సంఘం 2023-2024వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.16,23,57, 967లతో 15 రకాల అభివృద్ధి పనులకు చేపట్టేందుకు రూపొందించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపేందుకు ఆమోదం తెలిపారు.

వేరుశనగ పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర -కర్నూలు : వేరు శనగ పంటను ప్రభుత్వం రూ.10 వేల గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయాలని ఏపీ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం డిమాండ్ చేశారు. గురువారం కర్నూలు మార్కెట యార్డులో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంబోళం శ్రీనివాసరావు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం హాజరై మాట్లా డుతూ జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ మార్కెట్లలో వేరుశనగ ధర పూర్తిగా పతనమయింది కావున రాష్ట్ర ప్రభుత్వమే ఆయిల్ పెడ్ ద్వారా క్వింటాం రూ.10.వేలకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. వేరుశనగ ధర పంట రాకముందు ఒక క్వింటం రూ.8 వేల వరకు ధర పలికిందని, రైతులు దగ్గర నుండి పంట మార్కెట్లకి వచ్చేలోగా హఠాత్తుగా రూ.4500 ధర పడిపోయిందన్నారు. దీనివల్ల రైతులు చాలా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వ్యాపారస్తులు సిండికేట్‌గా ఏర్పడి తక్కువ ధరలకే రైతుల నుండి వేరుశనగ పంట కజేయాలని చూస్తున్నారని, దీనివల్ల ఆరుగాలం కష్టపడి పండించిన రైతుకు శ్రమకు తగ్గ ఫలితం రాకుండా తీవ్ర నష్టపోయే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, మార్కెట్‌యార్డులో ధళారులను అరికట్టి మార్కుఫెడ్ ద్వారా వేరుశనగ పంట కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి సి.మహేష్, నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, నగర నాయకులు రాముడు, ఆచారి, కటారుకొండ, బొందిమడుగుల రైతులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.10 కోట్లు నిధులు మంజూరు చేయాలని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు ఆధ్వర్యంలో గురువారం రాజధాని అమరావతి లోని సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని పందికోన రిజర్వాయర్ నుండి చిన్నహుల్తి, పెద్దహుల్తి, జూటూరు, నలక దొడ్డి, అటికెల గుండు గ్రామాలకు తాగునీరు శాశ్వత పరిష్కారానికి రూ.10 కోట్ల నిధులు కేటాయించాలన్నారు.

రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

విశాలాంధ్ర - ఆస్పరి: మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ విధులకు సంబంధించిన పనులను పూర్తి చేయాలని జెడ్పీ సీఈవో నాసర్ రెడ్డి సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించారు. వార్షిక తనిఖీల్లో భాగంగానే కార్యాలయానికి వచ్చి ఫైల్స్, రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. అనంతరం మండల పరిషత్ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీడీవో గీతావాణి, సీనియర్ అసిస్టెంట్ హనుమేష్, పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల వద్ద చెత్తకుండీలు తప్పనిసరి

విశాలాంధ్ర - కర్నూలు సీటీ: నగరంలో టీ, తినుబండారాలు వంటి వాణిజ్య దుకాణాల ఎదుట తప్పనిసరిగా చెత్తా కుండీలు ఉండాలని, లేకుంటే సంబంధిత దుకాణదారుడిపై చర్యలు తీసుకుంటామని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు అన్నారు. గురువారం ఆయన బంగారు పేట, కొత్త బస్టాండు, బళ్లారి చౌరస్తా, చెన్నమ్మ సర్కిల్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లోని అన్న క్యాంటీన్‌ను సందర్శించారు. పలు ప్రాంతాల్లో దుకాణాల వద్ద రహదారిపై చెత్తాచెదారం ఉండటంపై కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ప్రతి దుకాణం వద్ద తప్పనిసరిగా చెత్తకుండీ ఉండాలని, రహదారిపై చెత్తాచెదారం ఉంటే సంబంధిత దుకాణదారుడిదే బాధ్యతన్నారు. టీ షాపులతో పాటు తినుబండారాలకు సంబంధించిన దుకాణాల వద్ద తప్పనిసరిగా చెత్తకుండీతో పాటు ఆ ప్రాంతం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆ దిశగా సంబంధిత పారిశుధ్య తనిఖీదారుడు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో పారిశుధ్య తనిఖీదారుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-పత్తికొండ: పత్తికొండ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా పని చేస్తున్న వెంకటేశ్వర్లు అనంతపురంకి బదిలీపై వెళుతున్న సందర్భంగా గురువారం పోలీస్ స్టేషన్ ఆవరణంలో వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అర్బన్ సీఐ జయన్న, రూరల్ సీఐ పులి శేఖర్, పోలీస్ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు విధి నిర్వహణలో ఎస్ఐ వెంకటేశ్వర్లు చేసిన సేవలను కొనియాడారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

అక్రమంగా నమోదు చేసిన రౌడీషీట్లను ఎత్తివేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: రాయలసీమ జిల్లాలు కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలలో అక్రమంగా నమోదు చేసిన రౌడీషీట్లను ఎత్తివేయాలని ఏపీ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి నాయుడు విజ్ఞప్తి చేశారు. గురువారం మంగళగిరిలోని రాష్ట్ర పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో డిజిపి ద్వారకా తిరుమలరావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ జిల్లాలలో నేరారోపణ కింద అనేక మందిపై రౌడీ సీట్లు ఓపెన్ చేసి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇందులో 60 సంవత్సరాలు పైబడిన వారు రౌడీషీట్లు ఉండి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈనెల ఆఖరిలో పదవి విరమణ పొందుతున్న తమరు అక్రమంగా బనాయించిన రౌడీ షీట్లను ఎత్తివేయాలని కోరారు.

ఉత్తమ డీఎల్ఓకి ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర -వెల్దుర్తి: మండలంలోని లక్ష్మీ నగరం గ్రామం విఆర్ఓగా విధులు నిర్వహిస్తూ ఉత్తమ బిఎల్ఓ గ్రహీతగా అవార్డు గ్రహీతగా ప్రశంసా పత్రాన్ని విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా అవార్డు పొందారు. ఈ సందర్భంగా వెల్దుర్తి తహశీల్దార్ కార్యాలయం నందు గురువారం తహశీల్దార్ చంద్రశేఖర్ వర్మ ఆధ్వర్యంలో వీఆర్వో సిబ్బంది అవార్డు గ్రహీత అయినటువంటి వీఆర్వో కృష్ణమూర్తికి శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు రమణారెడ్డి, రామకృష్ణ, కేకే మదిలేటి, మౌలాలి, వాణి, ప్రసాద్ బాబు, ఉమన్న, వెంకటేశ్వర్లు, ఉమా, పద్మావతి, ప్రతాప్, అయ్యన్న, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

విశాలాంధ్ర - కర్నూలు: యూనివర్సల్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నాడు కెవిఆర్ మహిళ డిగ్రీ కళాశాలలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ టెస్టుల్లో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా కెవిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వివిఎస్ కుమార్ పాల్గొన్నారు. కలర్ బెల్టులు సాధించిన విద్యార్థినిలకు బెల్టులను సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్ కె.విష్ణువందన మేడం, పి.మౌనిక, ఎగ్జామినర్లుగా కె.కృష్ణవేణి తదితరులు తెలిపారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర -దేవనకొండ : వంట పనులు చేసేందుకు వెళ్లి గుండెపోటుతో మృతి ఘటన మండలంలోని గుండ్లకొండ గ్రామంలో జరిగింది. మండల పరిధిలోని నేలతలమర్రి గ్రామానికి చెందిన కుసూరు తిక్కన్న (60) గుండెపోటుతో మృతి చెందాడు. గురువారం మండలంలోని గుండ్లకొండ వేడుకు వంట పనులు నిర్వహిస్తుండగా జాతిలో నొప్పితో కుప్పకూలిపోయాడు. స్థానిక వైద్యశాలకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్న తహశీల్దార్

విశాలాంధ్ర - పెద్దకడబూరు : విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న తహశీల్దార్‌పై చర్యలు తీసుకోవాలంటూ గురువారం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి వీరేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ, రాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తహశీల్దార్ విఫలం చెందారని ఆరోపించారు. రైతులు భూ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాల రూపాలలో ఇచ్చినా సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఆర్ఐ తహశీల్దార్‌కు వత్తాసు పలుకుతూ కుర్చీకే పరిమితమైతున్నారన్నారు. సర్వేయర్లు అల్లప్ప, ఓంకార్, లలిత భూ సర్వేలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. సర్వేనెంబర్ 174 /1 ఆర్ఓఆర్ కేసు నడుస్తుందని, దీన్ని తహశీల్దార్, ఆర్ఐ పట్టించు కోకుండా, చట్టాన్ని గౌరవించకుండా అవతల వారికి వత్తాసు పలుకుతున్న వీరిని రైతులు మండలానికి వద్దంటున్నారన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇర్ఐ జెర్మియాకు వినతిపత్రం అందజేశారు. ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్, మండల అధ్యక్షులు దస్తగిరి, నాయకులు వీరేష్, మహ్మద్, రామాంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - మంత్రాలయం: ఈ సంవత్సరంలో విద్యార్థులంతా మంచి ఉత్తీర్ణత సాధించాలి. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్ అన్నారు. బుధవారం స్థానిక మంత్రాలయం మండలం నూతన ఎస్సై శివాంజల్ మరియు ఏఐఎస్ఎఫ్ నాయకుల చేతుల మీదుగా ఏఐఎస్ఎఫ్ 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రాజు, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు అరుణాచారి, ఉపేందర్, దస్తగిరి, రాజు, వీరేష్, దివాకర్ పాల్గొన్నారు.

వైద్యం పేరుతో ప్రాణాలు తీస్తున్న ఓమ్ని హాస్పిటల్ సీజ్ చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : వైద్యం కోసం వస్తే ప్రాణాలు కాపాడాల్సింది పోయి రోగుల ప్రాణాలు తీస్తున్న ఓమ్ని హాస్పిటల్ సీజ్ చేసి కురువ ఆదిలక్ష్మి మృతికి కారణమైన డాక్టర్లను అరెస్టు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం ఓమ్ని వైద్యశాల ఎదుట మృతురాలి కుటుంబ సభ్యులతో కలిసి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న లు మాట్లాడుతూ ఓపెన్ హార్ట్ సర్జరీ కోసం బండగట్టు గ్రామం దేవనకొండ మండలానికి చెందిన కురువ ఆదిలక్ష్మి గత 40 రోజుల కింద ఆరోగ్యశ్రీ కింద జాయిన్ అయినప్పటికీ సర్జరీ కోసం ఆరోగ్యశ్రీ అప్రూవల్ అయినప్పటికీ పేషంట్ బంధువుల దగ్గర 70 వేల రూపాయల వసూలు చేశారన్నారు. నిర్లక్ష్యంగా సర్జరీ చేయడంతో సర్జరీ జరిగిన నాటినుండే అనేక అనారోగ్య సమస్యలతో తిరిగి హాస్పిటల్ కి వస్తే డాక్టర్లు సరిగా పట్టించుకోకుండా వారం రోజుల్లో 7 లక్షల 70 వేల రూపాయలు బిల్లు చేశారన్నారు.బుదవారం ఉదయం చనిపోతే ఓమ్ని హాస్పిటల్ యాజమాన్యం అక్కడి డాక్టర్లు ఆ విషయాన్ని దాచిపెట్టి మృతురాలి బంధువులు ఎన్నిసార్లు నిలదీసినప్పటికీ సరైన సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేసి గురువారం తెల్లవారు జామున 2 గంటలకి హడావిడిగా ఆదిలక్ష్మి చనిపోయిందని తెలిపారన్నారు. మృతదేహాన్ని తీసుకెళ్లాలని ఆమె బంధువులను బలవంతం చేశారని వారన్నారు. ఓమ్ని హాస్పిటల్‌లో గతంలో హర్షవర్ధన్ నాయుడు అనే యువకుడు కూడా ఓపెన్ హార్ట్ సర్జరీ చేసి డాక్టర్ అందుబాటులో లేకపోవడం వల్ల చనిపోయిన సంఘటన ఉందని, సీసం గుంతల గ్రామానికి చెందిన రామచంద్రుడు అని యువకునికి కిడ్నీల ఆపరేషన్ చేసి కిడ్నీలో చెడగొట్టిన ఘనత ఓమ్ని హాస్పిటల్ డాక్టర్లకు చెందుతుందని, ఇలా నిర్లక్ష్యంగా వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలు తీస్తున్న ఓమ్ని హాస్పిటల్లో సీట్ చేసి యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని వారి డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు, నగర నాయకులు కృష్ణ, చంటి, మధు, శ్రీనివాసులు, శివుడు, ఆనందు మృతురాలి బంధువులు అంజి, కురువ రామాంజనేయులు, కురువ చిన్న, తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండ మండలం బండగట్టు గ్రామానికి చెందిన కురువ ఆదిలక్ష్మి (40) ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ సరైన వైద్యం కోసం గత డిసెంబర్ మాసంలో మంచి వైద్యం కోసం నగరంలోని ఓమ్ని హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ వైద్యం కింద జాయిన్ అయ్యారు. అయినా మృతురాలి కుటుంబ సభ్యుల నుండి హాస్పిటల్ యాజమాన్యం రూ.50 వేలకు పైబడి డబ్బులు వసూలు చేసినట్లు బంధువులు తెలిపారు. సర్జరీ అయిన తర్వాత ఇతర వ్యాధులు ఆమెకు సోకడంతో తిరిగి రెండోసారి ఈ నెల 22 తారీఖున వైద్యం కోసం ఓమ్ని హాస్పిటల్‌లో జాయిన్ అయ్యారు. సరైన వైద్యం అందక బుధవారం తెల్లవారు జామున కురువ ఆదిలక్ష్మి మృతి చెందినట్లు హాస్పిటల్ యాజమాన్యం తెలిపారని మృతుల బంధువులు చెప్పారు.

పేదలకు ఇంటిస్థలం మంజూరు చేయాలి : సీపీఐ

విశాలాంధ్ర - కల్లూరు : ఇంటిస్థలం లేని నిరుపేదలకు రాష్ట్ర క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయం ప్రకారం పంపిణీ చేయాలని సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ నగర సహాయకార్యదర్శి డి.శ్రీనివాసరావు అధ్యక్షతన రామచంద్ర నగర్, మమతా నగర్ భగత్ సింగ్, శ్రీకృష్ణ కాలనీ)సచివాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నగరంలో కల్లూరు ఏరియా వార్డులైన షరీఫ్ నగర్, చిన్న సుంకన్న కాలనీ, సవారి తోట, లావణ్య నగర్, కస్తూరి నగర్, మమతా నగర్, భగత్ సింగ్ నగర్ శ్రీకృష్ణ కాలనీ వాసులకు ఇంటి స్థలంలేని వారు చాలామంది ఉన్నారన్నారు. ప్రభుత్వ నిర్ణయంకు అనుగుణంగా అర్హులైన పేదలందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు నల్లన్న, భగత్ సింగ్ నగర్ శాఖ కార్యదర్శి రంగన్న, రాజు, రాజీవ్ గృహకల్ప శాఖ నుండి రామాంజనేయులు, అంబేద్కర్ నగర్ శాఖ కార్యదర్శి రాజేష్, షరీఫ్ నగర్ శాఖ నుండి భీముడు, రాముడు అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. అనంతరం వీఆర్ఓకు వినతిపత్రం అందచేశారు.

మండలంలో కరువు ప్రాంతాలు పరిశీలన

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని పీకలబెట్ట, గవిగట్టు గ్రామాల్లో కరువు ప్రాంతాలను మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఐఐఐటి ప్రొఫెసర్ డాక్టర్ నరేష్ బాబు, బృందం సందర్శించి, పంటల ఫోటోలను సేకరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ నరేష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి సౌజన్యంతో అనంతపురం, కర్నూలు జిల్లాలోని కరువు ప్రభావిత ప్రాంతాలను సందర్శించి నష్టపోయిన పంటల ఫోటోలను డ్రోన్ కెమెరాల సహాయంతో ప్రయోగాత్మకంగా చిత్రాలను సేకరించడం జరుగుతుందన్నారు. తద్వారా కరువు ప్రభావిత ప్రాంతాన్ని అంచనా వేయడంలో పరిశోధనలు చేయడం జరుగుతుందని తెలిపారు. సాధారణ పంట పొలాలను మరియు కరువు ప్రభావిత పొలాల నమూనాలను సేకరించి ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్సీ ద్వారా వర్గీకరించడానికి అభివృద్ధి చేయబోతున్నామని తెలిపారు. సాఫ్ట్ వేర్ అభివృద్ధి చెందిన తర్వాత కరువు ద్వారా నష్టపోయిన పంటపొలాలను గుర్తించడం సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీకలబెట్ట, గవిగట్టు రైతు సేవా కేంద్రం సిబ్బంది, ఐఐఐటి విద్యార్థులు పాల్గొన్నారు.

స్థానికంగానే ఇంటర్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: సప్లిమెంటరీ విద్యార్థులు, ఇప్పటి వరకు ఫీజులుకట్టని విద్యార్థులు జిల్లా కేంద్రానికి వచ్చి పరీక్షలు వ్రాయాలని ప్రభుత్వం తెలియచేయడం సిగ్గుచేటని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న విమర్శించారు. గురువారం ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆర్.ఐ.ఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న మాట్లాడుతూ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు సప్లమెంటరీ విద్యార్థులకు అదేవిధంగా ఇప్పటివరకు పరీక్ష ఫీజు కట్టనటువంటి ఇంటర్ విద్యార్థులకు మరల అవకాశం ఇస్తున్నాం అని చెబుతూ విద్యార్థుల మీద మరొక కుదిబండ మోపే విధంగా తయారయిందన్నారు. ఒక్కొక్క జిల్లా 200 కిలోమీటర్ల ప్రాంతాలలో విస్తరించి ఉందని కొన్ని ప్రాంతాలకు బస్సుల సౌకర్యం లేదన్నారు. కర్నూలు కేంద్రంకు వస్తే ఎక్కడో కర్ణాటక బార్డర్లో ఉన్న వారు ఇక్కడికి వచ్చి పరీక్షలు వ్రాయాలంటే ఖర్చుతో కూడుకున్న విషయమన్నారు. ఉమ్మడిజిల్లాలో పరీక్ష పీజులు కట్టిన వారి ప్రాంతంలోనే పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర సహాయ కార్యదర్శి మధు, నగర ఉపాధ్యక్షులు ప్రశాంత్ నగర కార్యవర్గ సభ్యులు చరణ్, విజయ్, సురేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

బండారి ఈరన్న హత్య కేసు నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర- ఆలూరు : ఆలూరు మండలం అరికెర గ్రామంలో ఈనెల 24వ తేదీన శుక్రవారం బండారి కురువ ఈరన్న ను హత్య చేసిన ముద్దాయిలను అరెస్టు చేసినట్లు డియస్పీ వెంకటరామయ్య తెలిపారు. గురువారం ఆలూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ వెంకట చలపతి ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎస్పీ వెంకటరామయ్య మాట్లాడుతూ, గత నెల డిసెంబర్‌లో ఈరన్నను కొందరు వ్యక్తులు బెదిరించారని, బెదిరించిన వారిలో దబ్బల గాదిలింగ, మంగళ గోపి, రాందాసు, బొగ్గుల ఈరన్న ఉన్నారన్నారు. ఈనెల 24వ తేదీన ఈరన్నను హత్య చేసిన వారిలో మొదటి నిందితుడు దబ్బల గాదిలింగ, వర్ధన్, కురుకుంద మహేష్‌లు ఉన్నారన్నారు. వారి వద్ద నుండి ఒక గొడ్డలి, మోటార్ సైకిల్, యమహా వైబిఆర్, హెూండా సైన్, హీరో హెూండా స్ప్లెండర్‌ప్రో, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అరికేర గ్రామస్తుడైన బండారి ఈరన్న తన గ్రామంలో జరుగు ఉపాధి హామీ పనులలో 2019 నుండి ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తూ ఉండేవాడని, అయితే ప్రభుత్వము మారడంతో అదే గ్రామానికి చెందిన దబ్బల గాదిలింగ అతను బండారి ఈరన్నను ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం నుండి రాజీనామా చేయించి, ఆ ఉద్యోగంలో తాను చేరాలని నిర్ణయించుకొని, గ్రామంలో తన బంధువులు, స్నేహితులైన దబ్బల గోవర్ధన్, మంగలి గోపి, బొగ్గుల ఈరన్న, బోయ రామదాసులతో కలసి బండారి ఈరన్న ఇంటికి పోయి అతనిని ఫీల్డ్ అసిస్టెంట్ పదవికి రాజీనామా చేయమని బెదిరించినట్లు తెలిపారు. పలుమార్లు బండారి ఈరన్నను ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగానికి రాజీనామా చేయమని దబ్బల గాదిలింగ బెదిరించినాడని, అయితే బండారి ఈరన్న రాజీనామా చేయకుండా, తానే కొనసాగడానికి కర్నూలు ఎంపీని కలవడానికి ప్రయత్నం చేస్తున్నాడని తెలుసుకొని, అతనిని చంపితేగాని తనకు ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగము రాదని భావించుకొని, ఈరన్నను చంపాలనే ఉద్దేశ్యముతో దబ్బల గాదిలింగ, తన అన్న కొడుకైన దబ్బల గోవర్ధన్, తనకు తెలిసిన కురుకుంద మహేష్‌ల సహాయంతో ఈ నెల 24న ఉపాది హామీ పనులు జరుగుచున్న చౌడు భూమల వైపు మోటార్ సైకిల్‌పై పోతున్న బండారి ఈరన్నను ఆపి, అతనిపై కారం పొడి చల్లి, గొడ్డలితో నరికి చంపారన్నారు. ఈ కేసులో నిందితులైన దబ్బల గాదిలింగ, దబ్బల గోవర్ధన్, కురుకుంద మహేష్‌లను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. నిందితులను పట్టుకుని కేసును ఛేదించిన సీఐ వెంకటచలపతి, ఎస్సై దిలీప్ కుమార్, వారి సిబ్బందిని డియస్పి అభినందించారు. నిందితులను అరెస్టు చేసి రిమాండు నిమిత్తము కోర్టుకు తరలిస్తున్నట్లు చెప్పారు.

మంచినీటి ట్యాంక్ నిర్మించండి

విశాలాంధ్రు-హొళగుంద: మండలంలోని సమ్మత గిరిలో ఉన్న పాత మంచినీటి ట్యాంకులో నీరు సక్రమంగా నిల్వ ఉండడం లేదని, అందువల్ల కొత్త మంచినీటి ట్యాంక్ నిర్మించాలని సర్పంచ్ టి.శోభారామిరెడ్డి కోరారు. మండల సమావేశంలో ఎండిఓ విజయ లలితకు గురువారం సర్పంచ్ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడేళ్ల నుండి మంచినీటి ట్యాంక్ నిర్మించాలంటూ అడుగుతున్నప్పటికీ అధికారులు పేడ చెవిన పెడుతున్నారని, వేసవిలో ప్రజలకు నీటి ఇబ్బంది తీవ్రంగా ఉంటుందని ఆందోళన చెందారు. సమ్మత గిరి నుండి మూగమనగుంది లింక్ రోడ్డును వెంటనే నిర్మించాలన్నారు. గ్రామంలో స్మశాన వాటిక లేక శవాలను పూడ్చాలన్న ప్రజలకు కష్టంగా ఉన్నదని వాపోయారు. మంచినీటి ట్యాంకు ఏడు గ్రామాలకు నీటి సరఫరా అందిస్తుందని కాలువలో నీరు ఉన్నంతవరకు ప్రజలకు సక్రమంగా నీరు అందుతున్నాయని, వేసవిలో నీటి సరఫరాకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. ఏళ్లు గడుస్తున్న అధికారులు మంచినీటి ట్యాంక్ నిర్మించలేకపోతున్నారని వాపోయారు. ఎఈ రామ్ లీలా సమాధానం ఇస్తూ ఎల్లార్తి వద్ద కొత్త మంచినీటి ట్యాంక్ నిర్మాణానికి రూ.8 కోట్ల ప్రతిపాదనలు పంపించామని, ఉన్న ట్యాంకు మరమ్మతు చేపట్టడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాల్లో అమృత ధార నిధుల ద్వారా శాశ్వతంగా ప్రజలకు నీటి సరఫరా చేయడానికి కృషి చేస్తామని అన్నారు.

ఉరుకుంద ఈరన్న మహా కుంభాభిషేకానికి ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర - కౌతాళం: వచ్చే నెల 1,2,3, తారీకులో శనివారం నుండి సోమవారం వరకు జరిగే శ్రీ ఉరుకుంద నరసింహ స్వామి మహా కుంభరాభిషేకానికి ఏర్పాట్లు పూర్తయినవని ఆలయ డిప్యూటీ కమిషనర్, విజయ రాజు తెలిపారు గురువారం కమిషనర్ మాట్లాడుతూ 12 ఏళ్లకు ఒకసారి జరిగే మహా కుంభాభిషేకం ఏర్పాట్లను వైదిక కమిటీ వారు,ఆలయ సిబ్బంది, అర్చక సిబ్బంది.. ప్రతి ఒక్కరూ చాలా భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని బాధ్యతతో నిర్వర్తించినట్లు అన్నారు గోపురాల పైన కలశాలని ఏర్పాటు చేయడానికి తాత్కాలిక మెట్లను చాలా బందోబస్తుగా వేయించామని, యాగశాల, నవగ్రహ మంటపాలు, లక్ష్మీ, వినాయక, మండపాలను పూర్తి చేసామన్నారు. దేవాలయ అవరణమంతా చుట్టుపక్కల సిమెంట్ బ్రిక్స్ తో ఫ్లాట్ ఫామ్ లు చేయించామన్నారు. హెలికాప్టర్‌తో పూల వర్షానికి హెలిపాడ్, దాదాపుగా రెండు నుంచి మూడు లక్షల మంది భక్తులు ఈ కార్యక్రమానికి వచ్చే అవకాశం ఉంది కావున దాతల సహకారంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా షెడ్లను కూడా ఏర్పాటు చేశామని అన్నారు ముఖ్యంగా ఈ మహా కుంభాభిషేకానికి రాయచూరు, బళ్ళారి, బెంగళూర్, జిల్లాలోని భక్తులు విరివిగా విరాళాలు ఇచ్చి సహకరిస్తున్నట్లు అన్నారు. దేవాలయ అభివృద్ధికి మున్ముందు దాతలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా విద్యుత్ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బీ, మండల అధికారుల సహకారం ఎంతో ఉందని అన్నారు. ఆలయ సూపరింటెండెంట్ వెంకటేష్, మల్లికార్జున ప్రధాన అర్చకులు వీరప్ప స్వామి, ఉప ప్రధాన మహాదేవప్ప స్వామి, నాగరాజు స్వామి, ఆలయ సిబ్బంది కిరణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి గిరిజన సాంస్కృతిక మహెూత్సవం జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: జాతీయ స్థాయి గిరిజన సాంస్కృతిక మహెూత్సవాలు ఫిబ్రవరి 5, 6న ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాజమండ్రి నన్నయ విశ్వవిద్యాలయంలో జరిగే కార్యక్రమం పోస్టర్‌ను గురువారం ఇన్చార్జి జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి తులసి దేవి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ఒక భాగంగా ఉన్నాయని వాటిని పరిరక్షించే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలని అన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ధ్వజారోహణతో బ్రహ్మోత్సవాలను ప్రారంభించిన టీజీ



విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : హరిహర క్షేత్రంలో శ్రీ భూదేవి, శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 19వ వార్షిక బ్రహ్మోత్సవాలను మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ధ్వజారోహణ గురువారం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ 30 సంవత్సరాల క్రితం బ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్టు తెలిపారు. అప్పటి నుంచి కూడా ఎంతో నియమ, నిష్ఠలతో తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన విధంగా పూజలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. పవిత్ర తుంగభద్రా నది తీరాన వెలసిన ఈ క్షేత్రంలో తిరుమలలో జరిగే విధంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని తలపెట్టి గత 19 సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాలను నిర్వహి స్తున్నట్లు టీజీ తెలిపారు. కర్నూలు ప్రజల పుణ్యఫలం, నియమ నిష్ఠలతో బ్రాహ్మణులు నిర్వహిస్తున్న పూజల ఫలితాల వలన ప్రతి బ్రహ్మోత్సవం ప్రారంభోత్సవం రోజున, అలాగే చివరి రోజు ఆయన చక్రస్నానం రోజున గరుడ పక్షి వచ్చి స్వామివారి ఆలయం చుట్టూ మూడు ప్రదక్షిణలు చేసి వెళ్లడం అనేది ఎంతో అద్భుత విషయమని అన్నారు. చక్రస్నానం రోజున దికి స్వామివారిని తీసుకు వెళ్లినప్పుడు విగ్రహం తేలికగా ఉండి, చక్రస్నానం అయిన తర్వాత తిరిగి తీసుకు వచ్చేటప్పుడు విగ్రహం ఎంతో బరువు పెరుగుతుందని టీజీ వెంకటేష్ తెలిపారు. ఎంతో మహిమ ఉంటేనే ఇలా జరుగుతుందని ఆయన అన్నారు. పది రోజులపాటు ఎంతో సంప్రదాయబద్ధంగా జరిగే బ్రహ్మోత్సవాల్లో కర్నూల్ నగర ప్రజలే కాకుండా, చుట్టుపక్కల వారు కూడా పాల్గొని స్వామివారి కృపను పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త బీవీ రెడ్డి, బ్రాహ్మణ సంఘం నాయకులు దుర్గాప్రసాద్, శ్రీధర్, సుబ్రహ్మణ్యం, ఆర్యవైశ్య నాయకులు ఇల్లూరు లక్ష్మయ్య, కార్పొరేటర్ పరమేష్ పాల్గొన్నారు.

అబద్ధాలను నమ్మి మోసపోయిన రాష్ట్ర ప్రజలు

విశాలాంధ్ర – ఆదోని : ఎన్నికల ముందు చంద్రబాబు చెప్పిన అబద్ధాల నమ్మి రాష్ట్ర ప్రజలు మోసపోయారని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రజలను మోసం చేయడంలో సీఎం చంద్రబాబు ఘనుడని, సాధ్యం కానీ పథకాలతో సూపర్ సిక్స్ అంటూ రాష్ట్ర ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చాక ఖజానా ఖాళీగా ఉంది సంపద సృష్టించి పథకాలు అందిస్తానని చేతులెత్తేసాడని అన్నారు. అధికారంలో వచ్చి ఏడాది కాకముందే లక్ష కోట్లు అప్పుచేసి నేను సంపద సృష్టిస్తానని చంద్రబాబు మాయమాటలు చెబుతున్నారని అన్నారు. మాజీ సీఎం జగన్ రూ.14 లక్షల కోట్లు అప్పు చేసినట్లు అబద్ధాలు చెప్పి జగన్‌పై దుష్ప్రచారం చేశారని, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ నిజాలు మీకు తేల్చడంతో చంద్రబాబు బండారం బయటపడిందని అన్నారు. కరోనా లాంటి కష్టకాలంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి నవరత్నాలను ఆపకుండా పేద ప్రజలందరికీ సంక్షేమంతో పాటు, అభివృద్ధి చేసి చూపారని, రాష్ట్రంలో ఒకేసారి 17 మెడికల్ కళాశాలలు, నాడు నడి కింద ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు, పోర్టులు అభివృద్ధి చేసి ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని అన్నారు. సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేయరాదని, జగన్మోహన్ రెడ్డి ఉన్నది ఉన్నట్లు మాట్లాడిన ప్రజా సంక్షేమ నాయకుడని, పేదలకు ఆర్థికంగా ఆదుకున్న ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. కూటమి ప్రభుత్వంలో నిత్యావసర సరుకులు పెరగడంతో మధ్యతరగతి జీవనాధారం కష్టతరంగా మారిందని, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేతులెత్తేసారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆదోనిలో మెడికల్ కళాశాల, బైపాస్ రోడ్డు, డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, మైనార్టీ బాలికల జూనియర్ కళాశాల ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. సీఎం చంద్రబాబు రైతులను పట్టించుకోవడంలేదని, రైతు భరోసా రూ.20 వేలు ఇస్తామని రైతులను మోసం చేశారని విమర్శించారు. చంద్రబాబు సంపద సృష్టించేటప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను నట్టేట ముంచేసి మోసపూరిత రాజకీయాలకు పెట్టింది పేరుగా రాష్ట్ర ప్రజలు విమర్శిస్తున్నారని అన్నారు.ఎమ్మెల్సీ మధుసూదన్, వైకాపా గౌరవ అధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు, పాల్గొన్నారు.

కులాలు పోతేనే దేశం బాగుపడుతుంది

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్: భిన్నత్వంలో ఏకత్వంలా భారతీయులందరూ ఒకే కుటుంబం అని, వారిని ఎవరు విడదీయలేరని మాజీ మంత్రి వెంకటేష్ అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు టీకేఆర్ శర్మ శతజయంతి ఉత్సవ సభ క్లస్టర్ విశ్వవిద్యాలయం, సాహితీ సదస్సు కర్నూలు సంయుక్త ఆధ్వర్యంలో కెవిఆర్ మహిళ డిగ్రీ కళాశాల ప్రకాశం సభ భవనంలో గురువారం నిర్వహించారు. మొదట సభాధ్యక్షులు కురాడి చంద్రశేఖర్ కల్ కూర, అతిధులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. డాక్టర్ ప్రకాశం వంతులు పీవీ నరసింహారావు టీకేఆర్ శర్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టీజీ వెంకటేష్ మాట్లాడుతూ గతంలో కులవృత్తుల ద్వారా కులాలు వచ్చాయని ఎంతో మేధా సంపత్తి ఉన్నవారికి కూడా కులం అంటగట్టడం భావ్యం కాదన్నారు. విద్యార్థులు కులమతాలకు అతీతంగా అభివృద్ధి చెంది సమాజ హితానికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేఎస్ఆర్‌కే శర్మ సుబ్బలక్ష్మి హెచ్‌కే మనోహర్ కేజీ గంగాధర్ రెడ్డి, ఎలమర్తి రమణయ్య విజయలక్ష్మి జయ సుశీల సునీత పద్మావతి మణికంత తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్దేశ్వర జాతర పనులు ప్రారంభం

విశాలాంధ్ర – హొళగుంద: సిద్దేశ్వర స్వామి జాతర వచ్చే నెల ఏడో తేదీన జరగనున్న సందర్భంగా గురువారం సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త రాజా పంపన్న గౌడ్ ఆధ్వర్యంలో పనులు ప్రారంభమయ్యాయి. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి జాతర షెడ్డు విప్పారు. తేరు వీధిని ట్రాక్టర్లతో చదును చేసి చెత్తాచెదారాన్ని ఎత్తివేశారు. జాతరముందు జరిగే గజోత్సవం, నంది ఉత్సవం ఇతర ఉత్సవాల సందర్భంగా అన్ని ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. ఆర్ అండ్ బీ ఏఈ సాయి సురేష్ జాతర చక్రాలను పరిశీలించి అనుమతినిచ్చారు. జాతర సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని, అందుకు సంబంధిత అధికారులు అన్ని వసతులు కల్పించాలని ఆలయ ధర్మకర్త విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగుల ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర – నందికొట్కూరు: ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగుల ఫోరం 2025 నూతన క్యాలెండర్స్‌ను పట్టణంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు గురువారం తహసిల్దార్ బి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో, ఏఐటియుసి రాష్ట్ర నాయకులు ఎం.రమేష్ బాబు ఎస్సీ ఎస్టీవిజిలెన్స్ మానిటరీ కమిటీ సభ్యులు సాములు ఆర్‌పిఎస్ఎఫ్ శేఖర్ నాయుడు, కాటే పోగు సురేష్ ఆధ్వర్యంలో క్యాలెండర్లను ఆవిష్కరణ చేయడం జరిగింది.

గ్రామ సుందరీకరణ అందరూ సహకరించాలి

విశాలాంధ్ర – హొళగుంద: గ్రామ సుందరీకరణకు అందరూ సహకరించాలని మండల ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్ బిందు మాధవి కోరారు. ఎండిఓ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. డాక్టర్ బిందు మాధవి మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడబడితే అక్కడ చెత్తను వేయకుండా చూడాలని చెత్తను వేయడం వల్ల పారిశుద్ధం లోపించి, వ్యాధులు ప్రభలే అవకాశం ఎక్కువ ఉంటుందని, మహాత్మా గాంధీ గ్రామ సుందరీకరణకు ఎక్కువ ప్రోత్సహించారని. గాంధీ బాటలో అందరూ నడవాలని గ్రామీణాభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి. ఎంపీపీ నూర్జహాన్ బీ, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు కురువ బుజ్జమ్మ, ఎండిఓ విజయ లలిత, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

రాయలసీమ అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం

విశాలాంధ్ర – ఓర్వకల్లు: కరువు నేల రాయలసీమ అభివృద్ధి కేవలం రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం అని రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల చైర్మన్ బి.శ్రీరాములు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానంద్ రెడ్డి,నందికొట్కూరు శాసన సభ్యులు గిత్త జయసూర్య నాయకత్వంలో రాయలసీమ విద్యార్థి యువజన సంఘాల చైర్మన్ బి.శ్రీరాములు రాష్ట్ర సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ మాండ్ర శివానంద్ రెడ్డి నందికొట్కూరు ఎమ్ ఎల్ఏ గిత్త జయసూర్య ముఖ్యమంత్రి దృష్టికి పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లులో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. శ్రీశైలం నీటిముంపు బాధితులకు న్యాయం చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, బెంగళూరు, కర్నూలు, హైదరాబాద్‌ను కలుపుతూ ఓర్వకల్ ఇండస్ట్రియల్ కారిడార్‌ని అభివృద్ధి చేయాలన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని వారు ముఖ్యమంత్రిని వారు కోరారు. రాయలసీమ విద్యార్థి జెఎసి చైర్మన్ టీడీపీ రాష్ట్ర యువనేత బి.శ్రీరాములు మాట్లాడుతూ గోదావరి నీళ్ళు బనకచర్లకు మళ్లించి రాయలసీమను సస్యశ్యామలం చేయాలన్న చంద్రబాబు ఆలోచన చాలా గొప్పది అని కొనియాడారు

పశు ఆరోగ్య శిబిరాలను వినియోగించుకోండి

విశాలాంధ్ర – చాగలమర్రి : మండలంలోని గ్రామాలలో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు వినియోగించు కోవాలని ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు వరప్రసాద్ కోరారు. గురువారం మండలంలోని డి.వనిపెంట గ్రామంలో పశువైద్యులు సాయిబాబా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పశువులకు గర్భకోశ చికిత్సలు, నట్టల నివారణ మందుల పంపిణీ, వ్యాధి నిరోధక టీకాలు వేసి మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గోపాల్, ఏహెచ్ఏలు, రైతులు పాల్గొన్నారు.

పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న బస్సులను సీజ్ చేయాలి

విశాలాంధ్ర – ఆదోని క్రైం: పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని బస్సులను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ పట్టణ ట్రెజరర్ శేఖర్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు లింగప్ప డిమాండ్ చేశారు. గురువారం ఆదోని ముక్తార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శిశిర దీప్తికు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను పరిమితికి మించి తరలిస్తున్నారని, దీనిపై విద్యాసంస్థల యాజమాన్యాలను హెచ్చరించినప్పటికీ కొన్ని బస్సులు రిపేర్‌లో ఉన్నాయి. చేపించి మళ్లీ ఈ సమస్యను పునరావృతం చేయమని మాయమాటలు చెప్పి వారి పని వారు చేస్తున్నారన్నారు. ఆర్టీవో అధికారులు స్పందించి నిబంధనలు పాటించని యాజమాన్యాలపై చర్యలు తీసుకొని, బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్- ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆర్టీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర – ఆదోని : డివిజన్ స్థాయిలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని అధికారులతో రోడ్ సేఫ్టీ కమిటీ డివిజనల్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై శాఖల వారీగా అధికారులు చొరవ తీసుకొని ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలతో పాటు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా మైనర్ డ్రైవింగ్ చేయకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని డిఎస్పి హేమలత, ఎమ్మిగనూరు డిఎస్పి ఉపేంద్ర బాబు, ఆదోని మున్సిపల్ కమిషనర్ కృష్ణ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శిశిర దీప్తి, ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు, కోస్గి సీఐ మంజునాథ్, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర- శ్రీశైలం: శ్రీశైలం మహా క్షేత్రంలో రోడ్డు భద్రత వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శ్రీశైలం సిఐ జి.ప్రసాద్ రావు శ్రీశైలం ఈవోఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ మాట్లాడుతూ వాహనదారులు వాహనాలకు సంబంధించిన రికార్డులు డ్రైవింగ్ లైసెన్సులు, వాహన ఫిట్నెస్ సర్టిఫికెట్లు కాలుష్య ధ్రువీకరణ పత్రాలు వాహనంలో ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావుతో పాటు పోలీస్ సిబ్బంది అమర్నాథరెడ్డి రఘునాథుడు, శంకర్, రాజేంద్ర కుమార్ పాల్గొన్నారు.

మూడు వైన్ షాపులకు నోటిఫికేషన్

విశాలాంధ్ర – ఆత్మకూరు రూరల్: పట్టణంలోని స్థానిక ఎక్సైజ్ ఆఫీస్ నందు ఎక్సైజ్ సూపరిటెంట్ యస్.రవికుమార్ ఆదేశాల మేరకు జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్‌డెంట్ రాముడు ఆత్మకూరు పట్టణ విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి యొక్క ముఖ్య ఉద్దేశం ఆత్మకూరు ఎక్సైజ్ పరిధిలో ఈడిగ (గౌడ) సామాజిక వర్గానికి మూడు వైన్ షాపుల నోటిఫికేషన్ విడుదల చేయబడినవని అవి ఆత్మకూరు, కొత్తపల్లి, మరియు పాములపాడు మండలానికి ఒకటి చొప్పున విడుదల చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ నోటిఫికేషన్ అప్లై చేయడానికి రెండు లక్షల నాన్ రిటర్నబుల్ ఫండ్ పే చేయాల్సి ఉంటుందని అన్నారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోండి

- సభలో దాల్మియా విషవాయులపై చర్చ
- పలు మండల శాఖ అధికారులు డుమ్మా, ప్రజా ప్రతినిధులు అంతంత హాజరు

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : గ్రామాలలో త్రాగునీటి సమస్యలు తలెత్తుకున్న అధికారులు తగిన చర్యలు చేపట్టాలని జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ నాగవేణి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశానికి కావలసిన కోరం ఉన్నప్పటికీ చాలామంది ఎంపీటీసీలు, సర్పంచ్లు సమావేశానికి డుమ్మా కొట్టారు. ఆయా మండల శాఖ అధికారులు హాజరు కాకుండా కింది స్థాయి సిబ్బందిని పంపించడంపై జడ్పీ చైర్మన్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. హాజరైన అధికారులు తమ శాఖకు సంబంధించిన నివేదికను, చేపడుతున్న చర్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. మొగలి మంచు దెబ్బకు కంది సెనగ పంటలు దిగుబడి తగ్గిందని పంట బీమా పథకం ద్వారా ఆదుకోవాలని సభ్యులు కోరారు. రేషన్ బియ్యం డోర్ డెలివరీ చేసేలా చర్యలు తీసుకోవాలని, భూముల సర్వేతో గందరగోళం ఏర్పడడంతో గత ఆరు నెలలుగా భూ రిజిస్ట్రేషన్లు కొన్ని గ్రామాలలో నిలిచిపోయాయని సభ్యులు తెలిపారు. గోకులం షెడ్ల నిర్మాణాలు, విద్యార్థులకు మిడ్ డే మిల్స్, నాడు నేడు పనులపై, 24 గంటల వైద్య సేవలు,తిమ్మనాయుని పేట నుండి అంకిరెడ్డిపల్లికు, పేరుసోముల నుండి పెట్నికోటకుచేపట్టాపోయే రెండు వరుసలనూతన రహదారి నిర్మాణాలు, మండలంలోని ఐదు చెరువుల తూములు, కట్టలకు మరమతులతో పాటు కంపచెట్ల తొలగింపుకు ప్రతిపాదనలు తదితర వాటిని అధికారులు తెలిపారు. మీర్జాపురం గ్రామ సమీపంలో దాల్మియా వేస్టేజీ కర్మాగారం నుంచి విషవాయువులు నిలబడుతున్నాయని, దీంతో గ్రామ ప్రజలు ప్రాణాలను అరచేత పెట్టుకుని జీవిస్తున్నారని, ప్రజాభిప్రాయ సేకరణ సభ నిర్వహించకుండా ఎలా కంపెనీని ఏర్పాటు చేశారని ఆ గ్రామ సర్పంచ్ లాయర్ మహేశ్వర్ రెడ్డి అధికారులను అడిగారు. అనంతరం జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ గత ఏడాది నైరుతి ఈశాన్య రుతుపవనాలలో సరైన వర్షాలు లేకపోవడంతో చెరువులు కూడా ఎండిపోయాయని, గ్రామాలలో త్రాగునీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అవుకు తాగునీటి పథకం ద్వారా ఏ గ్రామానికి ఎంత నీరు సరఫరా, గ్రామాలలో ఎన్ని చేతిపంపు బోర్లు పనిచేస్తున్నాయో తదితర వాటి సమగ్ర వివరాలు, తాగునీటి సమస్యలు ఉన్న గ్రామాలు వివరాలు తనకు రెండు రోజులు అందజేయాలన్నారు. మండలంలో 40 ఆర్ఓ ప్లాంట్లు ఉంటే వాటిలో ఎన్ని పనిచేస్తున్నాయో తెలపాలన్నారు. తాగునీటి సమస్యపై ఎప్పటికప్పుడుసంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మండల కేంద్రంలోని పిహెచ్‌సిలో 24 గంటలు డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో పెట్నికోట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గుండెపోటుకు గురై ఆస్పత్రికి వచ్చిన వైద్యులు లేక చికిత్స అందక చనిపోయాడని తెలిపారు. ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చూడాలన్నారు. సభకు రాని ఆయా మండల శాఖ అధికారులకునోటీసులు జారీ చేయాలని, మైనింగ్ శాఖ అధికారులు సభకు వచ్చేలా చూడాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో ప్రసాద్ రెడ్డి, ఎంఈఓ రాజయ్య, ఉపాధ్యక్షులు ఎస్వీ కృష్ణారెడ్డి, సర్పంచ్ లు లాయర్ మహేశ్వర్ రెడ్డి, ఈశ్వరయ్య, శివ రాముడు ఆయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై వాడి వేడి చర్చలు

విశాలాంధ్ర – హొళగుంద: మండలంలోని రోడ్లు, త్రాగునీరు, ఖరీఫ్, రబి, పంటలకు కనీస మద్దతు ధర, హౌసింగ్, ఉపాధి సమస్యలపై మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు వాడి వేడిగా చర్చించారు. ఎంపీపీ తంబాకు నూర్జహాన్ బి అధ్యక్షతనలో గురువారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో ఎండిఓ విజయ లలిత అధికారులకు శాఖా పరంగా నివేదిక సమర్పించాలంటూ కోరగా సంబంధిత అధికారులు నివేదికను సమర్పించారు. హౌసింగ్ ఏఈ వర్మ మాట్లాడుతూ హౌసింగ్ కోసం ఈ నెల ఆఖరికి చివరి తేదీ అందుకోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలంటూ చెప్పగా ప్రజా ప్రతినిధులు ఒక్కరోజులే సరైన కాగితాలు ఎలా సమర్పిస్తామని హౌసింగ్ దరఖాస్తు కోసం ఎలాంటి సమాచారం ఇవ్వలేదంటూ ప్రశ్నించారు. మినీ గోకులాలు పశువులు లేనివారికి మంజూరు చేశారని, తమకు పశువులు ఉన్నప్పటికీ మినీ గో కులాలు మంజూరు చేయలేదన్నారు. అందుకోసం మంజూరైన వాటి వివరాలు అందిస్తే ఎంపీపీ ద్వారా అన్ని మినీ గోకులాల నిర్మాణాల తనిఖీలు చేపడుతామని అప్పుడు నిజానిజాలు బయటపడతాయని ఎంపిటిసి మల్లికార్జున కోరారు. వెటర్నరీ డాక్టర్ సోమశేఖర్ గౌడ్ మాట్లాడుతూ 115 దరఖాస్తులు వస్తే అందులో 60 మినీ గోకులాలు మంజూరయ్యాయని, ఎంపికలో తమ ప్రమేయం లేదని సమాధానం ఇచ్చారన్నారు. దణాపురం నుండి హెూళగుందకు రావాలంటే రోడ్డు అధ్వానంగా ఉందన్నారు. వెంటనే కొత్త రోడ్డు వెయ్యాలని సర్పంచ్ వెంకట్రెడ్డి, శోభారామిరెడ్డి, ఎంపీటీసీ మల్లికార్జున, డిమాండ్ చేశారు. రోడ్డు మధ్యలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయని, వాటి వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. హిటాచి ద్వారనైన రోడ్డు గుంతలను పూడ్చితే రోడ్డు బాగుపడి వాహనాల రాకపోకలకు ఎంతో అనుకూలమవుతుందన్నారు. రోడ్డు ఇరువైపులా పెరిగిన కంపచెట్లను కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా కంప చెట్లను తొలగించకుండా వదిలేశారన్నారు. వదిలిన కంప చెట్లను పూర్తిస్థాయిలో తొలగించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక వాల్మీకి సర్కిల్ నుండి బస్టాండ్ వరకు సీసీ రోడ్లు వేయాలన్నారు. రోజు దుమ్ములో తిరగలేక పోతున్నామని, ప్రజా ప్రతినిధులు వాపోయారు ఐదేళ్ల నుండి రోడ్డు పరిస్థితి ఇలాగే కొనసాగుతుందని, ప్రజా ప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బీ ఏఈ సాయి సురేష్ సమాధానమిస్తూ రోడ్డు మరమ్మతు నిధులు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదించామని, నిధులు వస్తే వెంటనే రోడ్డు పనులు ప్రారంభిస్తామన్నారు. కోటి 20 లక్షలతో ప్యాచింగ్ పనులు చేపట్టామన్నారు. రైతులు గేజ్ వీల్ తిప్పడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని, అందువల్ల ప్రజాప్రతినిధులు ప్రజల్లో మార్పు కోసం కృషి చేయాలని కోరారు. కొత్త రోడ్ల నిర్మాణానికి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలుపంపించామని, ఏదైనా పండుగ పూట రోడ్డుపై నీటిని చల్లే కార్యక్రమం ఒకరోజు చేపడతామన్నారు. స్కూల్ కాంప్లెక్స్‌పై సర్పంచులు, ఎంపీటీసీలు ఎంఈఓ తోవాదనకు దిగారు సమావేశంలో ఎంపీటీసీలు, సర్పంచులు, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు కురువ బుజ్జమ్మ, ఎంపీపీ నూర్జహాన్ బీ, ఎండిఓ విజయలలిత, ఏఈలు యమునప్ప, వర్మ, సాయి సురేష్, రామ్ నీలా, ఈవో ఆర్ డి.చక్రవర్తి, ఏవో ఆనంద్, హరేంద్ర, డీటీ ముకుందరావు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-అవుకు: చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి అని కోవెలకుంట్ల జూనియర్ సివిల్ కోర్టు జడ్జి అబ్దుల్ రహిమాన్,రాష్ట్ర మహిళా కమిషనర్ రోఖా బేగం వెల్లడించారు.గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో విధాన్ సే సమాధాన్ మహిళా న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటుచేసి గ్రామీణ ప్రాంత మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించారు. జడ్జి అబ్దుల్ రహిమాన్ మాట్లాడుతూ గ్రామీణ మహిళలకు ఐసిడిఎస్ సిబ్బంది నిత్యం గ్రామాలకు వెళ్లి చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. నిత్యం ఎక్కడో చోట బాల్య వివాహాలు, వరకట్న,గృహహింస వేధింపులు, యాసిడ్ దాడులు జరుగుతున్నాయన్నారు. ఎవరైనా ఆకతాయిలు యాసిడ్ ను పట్టుకొని తిరిగిన,బాలికలను వేధించిన నేరమేనని,అలాంటి వారికి నేరాన్ని విచారణ చేసి జైలు శిక్ష విధిస్తామన్నారు. మహిళలు క్షణికావేశాలకులోను కాకుండా చిన్న విషయాలకు సర్దుకుపోవాలన్నారు. మహిళలు తమ ఇళ్లల్లోని కోడళ్లను వేధించడం చట్టరీత్యా నేరమన్నారు. 2013 సంవత్సరంలో గుంటూరులో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరూ మైనర్ బాలికల పై 6 మంది వ్యక్తులు గ్యాంగ్ రేప్ కు పాల్పడ్డారన్నారు. ఈ ఘాతుకానికి పాల్పడిన నిందితులను రెండు రోజుల వ్యవధిలోనే పోలీసులు కేసును ఛేదించి బాలికలను వారి కుటుంబానికి అప్పజెప్పారని,ఆ సమయంలో గ్యాంగ్ రేప్‌కు పాల్పడిన ముద్దాయిలకు గుంటూరు కోర్టు ఇద్దరికీ జీవిత కాల జైలు శిక్ష విధించగా, ఇద్దరికి పద్నాలుగు, మరో ఇద్దరికి పది సంవత్సరాలు జైలు శిక్ష విధించి గుంటూరు కోర్టు సంచలన తీర్పు ఇచ్చిందని జడ్జి అబ్దుల్ రహిమాన్ గుర్తు చేశారు. సమావేశానికి మహిళా పోలీసులు ఒక్కరు కూడా హాజరు కాకపోవడంపై మహిళా కమిషనర్ రోఖా బేగం మహిళా పోలీసుల పని తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎస్సై రాజారెడ్డి మాట్లాడుతూ మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకొని సమస్యలుంటే పోలీసులకు, మహిళా పోలీసులకు, డయల్ 100కు ఫిర్యాదు చేయాలని సూచించారు. పేద మహిళలు వారి సమస్యలపై కోర్టును ఆశ్రయిస్తే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తారని, న్యాయాన్ని ఉచితంగా కూడా పొందవచ్చునని సీనియర్ న్యాయవాదులు రఘురామిరెడ్డి, ఆజామ్ హుస్సేన్ తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పావని, ఐసిడిఎస్ సిబ్బంది, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

పాఠశాల కాంప్లెక్స్‌పై రగడ

విశాలాంధ్రు-హొళగుంద: మండలంలోని సులువాయిలో స్కూల్ కాంప్లెక్స్ కొనసాగించాలంటూ టిడిపి నాయకుడు రాఘవేంద్ర, ప్రజలు ఎంఈఓ-1 సత్యనారాయణకు గురువారం వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రామంలో స్కూల్ కాంప్లెక్స్ ఎన్నో ఏళ్ల నుండి కొనసాగుతుందని దానివల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని స్కూల్ కాంప్లెక్స్ రద్దు కావడంతో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు. స్కూల్ కాంప్లెక్స్ కొనసాగించకపోతే సోమవారం నుండి పాఠశాలను మూసివేస్తామని హెచ్చరించారు. స్కూల్ కాంప్లెక్స్ లేకపోతే మాకు చదువులు వద్దు, ఉపాధ్యాయులు వద్దు, విద్యార్థులు వద్దు అంటూ వాగ్వివాదానికి దిగారు. ఇంగళదహాల్ పాఠశాలకు అన్ని వసతులు ఉన్నప్పటికీ ఎందుకు స్కూల్ కాంప్లెక్స్ రద్దు చేశారంటూ ఎంపీటీసీలు, సర్పంచులు ఎంఈఓ ను ప్రశ్నించారు. స్కూల్ కాంప్లెక్సును పెంచాలి తప్ప తగ్గించడం ఎంతవరకు సబబు కాదన్నారు. స్కూల్ కాంప్లెక్స్ ఉండడం వల్ల గ్రామానికి గౌరవం ఉంటుందని స్కూల్ కాంప్లెక్స్ రద్దు చేయడం వల్ల మన గ్రామాన్ని ఎవరు గుర్తిస్తున్నారంటూ ప్రజా ప్రతినిధులు ఆవేదన చెందారు. మండలంలో అదనంగా కొత్త స్కూల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎల్లార్తి స్కూల్ కాంప్లెక్స్‌ను కొనసాగించాలని రద్దు చేస్తే ప్రజా ఆందోళన చేస్తామని సర్పంచ్ ఆగ్రహించారు. ఎంఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ డీఈఓ ఆదేశాలు, నిబంధన మేరకే కాంప్లెక్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నా ని అందుకు నేను బాధ్యుడిని కాదని అన్నారు. ప్రజా ప్రతినిధులు ఇచ్చిన వినతి పత్రంమేరకు అదనంగా స్కూల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు ఉన్నత అధికారులకు ప్రతిపాదిస్తానని అన్నారు. స్కూల్ కాంప్లెక్స్‌ల గురించి ఆయా హెడ్మాస్టర్లకు పది రోజులు ముందే హెచ్చరించిన ఎవరు పట్టించుకోక పోవడంతోసమస్య ఏర్పడిందని అన్నారు.